క్లుప్తంగా

ఆధార్ కేంద్రాలు సద్వినియోగం చేసుకోండి

పీసీపల్లి: ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ రమణారెడ్డి తెలిపారు. 7న తలకొండపాడు, పీసీపల్లి, గుంటుపల్లి, 8న తలకొండపాడు, నేరేడుపల్లి జెడ్పీ హెచ్ఎస్, గుంటుపల్లిలో, 9న చినవరిమడుగు, మురుగమ్మి, లక్ష్మక్కపల్లి, 10న చినవరిమడుగు, మురుగమ్మి, లక్ష్మక్కపల్లిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆధార్ నమోదు కాని, సవరణలు, మార్పులు, చేర్పులు చేసుకోవాలన్నారు.

గృహ నిర్మాణాలు పూర్తి చేయండి

పీసీపల్లి: జగనన్న గృహ నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేయాలని ఎంపీడీ రమణారెడ్డి తెలిపారు. శుక్రవారం పంచాయతీ కార్యదర్శి కిరణ్ తో కలసి గృహ నిర్మాణాలను , చెత్తసేకరణ కేంద్రాలను పరిశీలించారు. తలకొండపాడు, ముద్దపాడులో నిర్మిస్తున్న ఎస్డబ్ల్యూపీసీ భవనాలను పరిశీలించారు. పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ నూరు శాతం పూర్తి చేయాలి



దీజీపేటలో మాట్లాడుతున్న అధికారులు

సీఎస్పురం: ఆయుష్మాన్ భారత్ పథకంలో నూరు శాతం నమోదు పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి విద్యాసాగర్, ఎంపీడీఓ ఈశ్వరమ్మ అన్నారు. డీజీపేట సచివాలయాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ. 32 లక్షలతో జరుగుతున్న పనులు నాణ్యతగా ఉండేలా చూడాలని ఏఈ వై. రమేష్‌కు సూచించారు. పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

నలుగురు జూదరులు అరెస్టు

జరుగుమల్లి(సింగరాయకొండ): జరుగుమల్లి మండలం ఎడ్లూరుపాడు గ్రామ పంచాయతీ సమీపంలోని పొలాల్లో నిర్వహిస్తున్న పేకాట కేంద్రంపై పోలీసులు శుక్రవారం దాడి చేశారు. నలుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.78,400 నగదుతోపాటు 4 బైకులు స్వాధీనం చేసుకున్నామని ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపరచనున్నట్లు చెప్పారు.

నేడు సర్వసభ్య సమావేశం

మర్రిపూడి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎస్‌కే ఖాశింపీరా మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ వాకా వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్న ఈ సమావేశానికి జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, కోఆప్షన్ మెంబర్, సర్పంచ్‌లు పాల్గొనాలని సూచించారు. మండల స్థాయి అధికారులు తమ శాఖల సమాచారంతో హాజరుకావాలని ఆదేశించారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

జరుగుమల్లి(సింగరాయకొండ): జరుగుమల్లి మండలం నందనవనం గ్రామంలో ఈనెల 4వ తేదీ శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొంటారని, ప్రజాప్రతినిధులు, గ్రామ సచివాలయ సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు, గృహ సారథులు పాల్గొనాలని కోరారు.

ఉపాధి హామీ పనుల తనిఖీ

గుడ్లూరు: మండలంలోని బసిరెడ్డిపాలెం, దప్పళంపాడులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఏపీఓ వినయ్ శుక్రవారం తనిఖీ చేశారు. పనులు జరుగుతున్న ప్రదేశాల్లో కూలీల మస్టర్లను పరిశీలించారు. కూలీలు ఉదయం 6 గంటలకే పని ప్రదేశాలకు రావాలన్నారు. ఇచ్చిన కొలతలు ప్రకారం పనులు చేస్తే రూ. 250 కూలీ పడుతుందని తెలిపారు. మస్టర్లలో అవకతవకలకు అవకాశం లేకుండా పనులు చేయించాలన్నారు. బసిరెడ్డిపాలెంలో 160 మంది, దప్పళంపాడులో 65 మంది కూలీలు పనులు చేస్తున్నట్లు చెప్పారు.

దేవస్థాన భూములు స్వాధీనం చేసుకుంటాం..

● ఏసీ మాధవి



విరువూరు రోడ్డులో దేవస్థాన భూముల ఆక్రమణలను తొలగింపచేస్తున్న ఏసీ మాధవి

పామూరు: మండల కేంద్రమైన పామూరుతోపాటు పలు గ్రామాల్లో ఆక్రమణలకు గురైన దేవస్థాన భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటామని ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ జి.మాధవి అన్నారు. తహసీల్దార్ బీఆర్ఎల్వీ ప్రసాద్, ఎస్సై సురేష్ యాదవ్‌లతో కలసి శుక్రవారం మండల కేంద్రమైన పామూరులోని విరువూరు రోడ్డులో సర్వే నంబర్ 257/2లో దేవస్థాన భూమిని ఆక్రమించి దున్నిన స్థలంలో.. దేవస్థాన భూమి అంటూ బోర్డులు ఏర్పాటు చేశారు. అదేవిధంగా సర్వే నంబర్ 256/2 లో 29.33 ఎకరాల్లో కొన్నిచోట్ల వేసిన లేఅవుట్‌లకు సంబంధించి ఫెన్సింగ్ రాళ్లను తొలగింపచేశారు. దేవస్థాన భూములను ఎవ్వరైనా ఆక్రమిస్తే అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తహసీల్దార్ మాట్లాడుతూ దేవస్థాన భూముల జాబితా ఇస్తే హద్దురాళ్లను వేయిస్తామన్నారు. అనంతరం పామూరులో మదనవేణుగోపాలస్వామి, వల్లీసమేత భుజంగేశ్వరస్వామి దేవస్థానాలకు చెందిన గదులను పరిశీలించి 15 రోజుల్లోగా గదులకు సంబంధించి బాడుగలు చెల్లించాలని లేదంటే వేలంవేసి కొత్తవారికి గదులను కేటాయిస్తామన్నారు. మండలంలోని దేవస్థాన భూములను త్వరలో వేలం వేస్తామన్నారు. నెల్లూరు రోడ్డులో నిర్మాణంలో ఉన్న గదులను పరిశీలించిన ఏసీ నిర్మాణ పనులను నిలిపివేయాలన్నారు. నిర్మాణదారులకు చెప్పగా తమకు అన్ని అనుమతులు ఉన్నాయనగా వెంటనే నిర్మాణదారులకు నోటీసులు ఇవ్వాలని ఈవో, ఇన్‌స్పెక్టర్‌ను ఏసీ మాధవి ఆదేశించారు. ఈవో వి.శ్రీనివాసులు, ఇన్‌స్పెక్టర్ జి.ఎ.సత్యనారాయణ, యోగానంద్, దేవస్థాన చైర్మన్ గుర్రం వెంకటేశ్వర్లు, పసుపులేటి రఘురాం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమ పాలనే ప్రభుత్వ లక్ష్యం



గ్రామంలో పర్యటిస్తున్న వరికూటి అశోక్‌బాబు

● కొండపి నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు

ముప్పవరం (కొండపి): ప్రజా సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పని చేస్తుందని కొండపి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు అన్నారు. మండలంలోని ముప్పవరం గ్రామంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అధికారులు, సచివాలయ సిబ్బందితో కలిసి అశోక్‌బాబు పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఇప్పటి వరకు పొందిన లబ్ధిని సైతం వివరించి జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ప్రజల ప్రభుత్వాన్ని తీసుకొచ్చుకుంటే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. గత టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీలు పెట్టిన ఇబ్బందుల గురించి ప్రజలు గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. ఎవరి సలహా లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పార్టీలు చూడకుండా లక్షలాది రూపాయలు అందిస్తున్న ఘనత ఒక్క సీఎం జగనన్నకే దక్కిందన్నారు. తిరిగి అధికారంలోకి రావాలని అర్రులు చాస్తున్న చంద్రబాబుకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. గ్రామాల అభివృద్ధికి సైతం కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రజల ముంగిటకి పాలన తెచ్చిన దార్శనికుడు జగనన్న అని తెలిపారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ గోగినేని వెంకటేశ్వరరావు, ముప్పవరం ఎంపీటీసీ మాదాల మాధవి సుబ్బారావు, ముప్పనేని మధుసూదనరావుతో పాటు వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు

కొండపి: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం ద్వారానే రాష్ట్రాభివృద్ధి కొనసాగుతుందని ఆ పార్టీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. స్థానిక కామేపల్లి రోడ్డులోని ప్రైవేట్ కళ్యాణ మండపంలో శుక్రవారం గృహసారథులు, సచివాలయ కన్వీనర్ల శిక్షణా కార్యక్రమంలో అశోక్‌బాబు మాట్లాడారు. సీఎం జగనన్న ప్రభుత్వం పాలనాపరమైన సంస్కరణలు చేపట్టి పేదల పక్షాన నిలిచిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రజలకు అందించిన ఘనత సీఎం జగనన్నకే దక్కిందన్నారు. వలంటీర్లు, గృహ సారథులు సమన్వయంతో పనిచేసి అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. 'మా నమ్మకం నువ్వే జగనన్న' అనే కార్యక్రమం ద్వారా ప్రజలకు సీఎం జగనన్న అందిస్తున్న సేవల గురించి అవగాహన కల్పించాలన్నారు. సమర్థవంతంగా ప్రజలకు సేవలందిస్తున్న వలంటీర్లపై ఈనాడు, చంద్రబాబు దిగజారి చేస్తున్న ప్రచారాన్ని ఖండించాలని సూచించారు. గత టీడీపీ ప్రభుత్వంలో నీరు–చెట్టు నుంచి వ్యక్తిగత మరుగుదొడ్ల వరకు కోట్లాది రూపాయల అవినీతి జరిగిందన్నారు. ఆధారాలతో సహా అవినీతిని బయటపెట్టినా ఇంత వరకు ఎమ్మెల్యే స్వామి స్పందించలేదన్నారు. కోవిడ్ సమయంలో బయటకు రాకుండా ఇంట్లో ఆడుకుంటూ కూర్చున్నారని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో కొండపి నియోజకవర్గాన్ని జగనన్నకు కానుకగా ఇద్దామన్నారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ గోగినేని వెంకటేశ్వర్లు, సచివాలయ కన్వీనర్ గొట్టిపాటి మురళితోపాటు గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలు త్వరగా పూర్తి కావాలి

కనిగిరి రూరల్: జగనన్న హౌసింగ్ కాలనీలు త్వరగా పూర్తి చేసేందుకు లబ్ధిదారులను చైతన్యవంతులు చేయాలని ఆర్డీఓ సందీప్ కుమార్ అన్నారు. శుక్రవారం హౌసింగ్ డే సందర్భంగా గృహ నిర్మాణాల స్థితులను పరిశీలించారు. ఆర్డీఓ కార్యాలయంలో కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు, మెప్మా టీఎంసీ రఘు, తదితర అధికారులతో సమీక్ష నిర్వహించారు.

అంగన్‌వాడీ కేంద్రం పరిశీన

కనిగిరి రూరల్: పట్టణంలోని పాతూరులో గల అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆర్డీఓ సందీప్ కుమార్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆర్డీఓ సందీప్‌కుమార్ పిల్లలతో, తల్లిదండ్రులతో మాట్లాడారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

కనిగిరి రూరల్: సీసీ రోడ్లు, కాలువల నిర్మాణా పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణరావు అన్నారు. వివిధ పనులను శుక్రవారం పరిశీలించారు. శానటరీ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ కేశవ, వర్క్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

ప్రజలకు మేలు చేసేందుకే గృహసారథులు

● వరికూటి అశోక్‌బాబు



కాకుటూరివారిపాలెంలో కాఫీ విత్ గృహసారథిలో అశోక్‌బాబు

టంగుటూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నియమించిన గృహసారథులు ప్రజలకు మేలు చేసే విధంగా పనిచేయాలని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. మండలంలోని కాకుటూరివారిపాలెంలో గడతోటి బ్రహ్మయ్య నివాసంలో కాఫీ విత్ గృహసారథి కార్యక్రమం ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ.. వలంటీర్లతో సమన్వయం చేసుకుని పార్టీని ప్రజలకు చేయాలని, సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో పరిశీలించి, అర్హత ఉంటే అధికారులతో మాట్లాడి అందించాలని గృహసారథులకు సూచించారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు తెలియజేసి, మంచి జరిగితేనే జగనన్నకు అండగా ఉండాలని ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి హరిబాబు, రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, బీసీడి ఉదయకుమార్, మేడికొండ రంగయ్య, నాగేశ్వరరావు, మేడికొండ రవీంద్ర బత్తుల శివరామయ్య, ఏఎంసీ డైరెక్టర్ టంగుటూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

48 మద్యం సీసాల పట్టివేత

ఉలవపాడు: అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తి నుంచి పోలీసులు శుక్రవారం రాత్రి 48 మద్యం సీసాలు పట్టుకున్నారు. భీమవరం గ్రామానికి చెందిన మెండా రవిచంద్ర ఆటోలో 180 మి.లీకు చెందిన 48 లిక్కర్ బాటిల్స్‌ను అధిక ధరలకు అమ్ముకొనేందుకు ఉలవపాడు వైపు తీసుకుని వస్తున్నాడు. సమాచారం అందడంతో ఎస్సై త్యాగరాజు ఉలవపాడు దక్షిణ బైపాస్ వద్ద పట్టుకున్నారు.

నేడు అవగాహన సదస్సు

టంగుటూరు: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నూతనంగా నియమితులైన సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల అవగాహన సదస్సు కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అధ్యక్షతన శనివారం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

సంక్షిప్తంగా

డైరీ ఆవిష్కరణ



డైరీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మానుగుంట

కందుకూరు: ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘ నూతన సంవత్సర డైరీని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. బి. మాల్యాద్రి, డి. జయరావు, మాధవరావు, శ్రీనివాసరావు, బెజవాడ కొండయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటా



మాట్లాడుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డి

కనిగిరి రూరల్: ఉపాధ్యాయులకు నిరంతరం అందుబాటులో వారి సమస్యల పరిష్కారానికి పాటుపడతానని వైఎస్సార్ సీపీ బలపర్చిన తూర్పు రాయలసీమ (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల) ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని పలు పాఠశాలల ఉపాధ్యాయులతో శుక్రవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులు మొదటి ప్రాధాన్యత ఓటును తనకు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం స్థానిక ఎంజీఆర్ కళ్యాణమండపంలో ప్రయివేటు ఉపాధ్యాయుల, లెక్చరర్ల ఆత్మీయ సమావేశంలో మాట్లాడారు. వైఎస్సార్ టీఎఫ్ రాష్ట్ర నాయకులు జాలిరెడ్డి, జిల్లా నాయకులు గజ్జల తిరుపతిరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, ఆవుల శ్రీనివాసులరెడ్డి, జి. వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ఎండోమెంట్ సలహాదారునికి అభినందనలు

పీసీపల్లి: దేవాదాయ శాఖ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారునికి నియమించిన శ్రీకాంత్‌ను శుక్రవారం త్రినేత్ర ఫౌండేషన్ అధినేత రుద్రపీఠం వ్యవస్థాపకులు పలుకూరి సుబ్బారావు శుక్రవారం అభినందించారు. మహారుద్ర పీఠం ప్రతిష్ఠామహోత్సవానికి ఆహ్వానించారు.

వైభవంగా ప్రతిష్ఠా మహోత్సవాలు

ఉలవపాడు: మండల పరిధిలోని భీమవరంలో జగద్గురు మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నాగేంద్రశిలా విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం ప్రత్యేక పూజలు జరిపారు.

తహసీల్దార్‌గా సూర్యనారాయణ సింగ్

గుడ్లూరు: మండల తహసీల్దార్‌గా సూర్యనారాయణ సింగ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న తహసీల్దార్ లావణ్యను.. కలెక్టర్ సస్పెండ్ చేయడంతో కావలి ఆర్డీఓ కార్యాలయంలో డీఏఓగా పని చేస్తున్న నారాయణ సింగ్‌ను తహసీల్దార్‌గా గుడ్లూరుకు బదిలి చేశారు.

5 నుంచి గృహ సారథుల శిక్షణ సమావేశం

కనిగిరి రూరల్: ఈనెల 5వ తేది నుంచి 8వ తేది వరకు జరగనున్న వైఎస్సార్ సీపీ కనిగిరి మున్సిపాలిటీ, ఆరు మండలాల గృహ సారథుల సమావేశాల్లో ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొంటారని ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా మండలాలకు చెందిన గృహ సారథులంతా హాజరు కావాలని కోరారు.

బాధ్యతగా పనిచేయాలి

హనుమంతునిపాడు: సచివాలయ సిబ్బంది బాధ్యతగా పని చేయాలని ఎంపీడీఓ జీవీ క్రిష్ణారావు అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఏపీఓ వెంకటేశ్వర్లు, వీఓఆర్డీ షేక్ షరీఫ్, పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

పామూరు: మండలంలో అర్హులైన పేదలందరికీ పథకాలు అందేలా చూడాలని కనిగిరి ఏఎస్‌డబ్ల్యూవో ఇ.రాజేశ్వరి అన్నారు. స్థానిక సాంఘిక సంక్షేమశాఖ హాస్టల్‌లో శుక్రవారం వార్డెన్ చంద్రకుమారి అధ్యక్షతన వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. మస్తాన్‌రావు, ఏలియా, మహిపాల్, ప్రతాప్, సుప్రజ, శివకుమారి పాల్గొన్నారు.

డ్వాక్రా గ్రూపులను మరింత బలోపేతం చేయండి

సింగరాయకొండ: ప్రభుత్వ పథకాలను మహిళలకు తెలియజేస్తూ డ్వాక్రా గ్రూపులను మరింత బలోపేతం చేయాలని ఏపీఎం డి.జయరాజ్‌కు ఎంపీడీఓ షేక్ జమీఉల్లా సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం నూతనంగా బదిలీపై వచ్చిన సందర్భంగా ఎంపీడీఓను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈయన కంభం నుంచి బదిలీపై రాగా, ఇక్కడ పనిచేస్తున్న ఏపీఎం డి.ఆదిశేషు ఒంగోలులోని ప్రధాన కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. పంచాయతీరాజ్ ఏఈ శ్రీహరి, సీసీలు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు

హనుమంతునిపాడు: సచివాలయ సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని ఎంపీడీఓ జీవీ క్రిష్ణారావు, తహసీల్దార్ ఎస్. హరిబాబులు సిబ్బందిని హెచ్చరించారు. కొండారెడ్డిపల్లి, కూటాగుండ్ల సచివాలయాలను, రైతు భరోసా కేంద్రాలను తనిఖీ నిర్వహించారు. కూటాగుండ్ల రైతు భరోసా కేంద్రాంలో పని చేస్తున్న వీఏఏ ఉద్యోగానికి రాజీనామ చేసి వెళ్లారు. అప్పటి నుంచి వీఏఏ లేరు. దీంతో పంటలు ఈ క్రాపు చేయటం కొంత జాప్యం జరిగింది. కొండారెడ్డిపల్లి, సచివాలయ తనిఖీ చేశారు.

క్షేమంగా ఇంటికి చేరిన యువతి

గుడ్లూరు: మండల పరిధిలో రెండు నెలలు క్రితం ఇంటి నుంచి వెళ్ళిపోయిన యువతిని పోలీసులు శుక్రవారం క్షేమంగా ఇంటికి చేర్చారు. అమ్మవారిపాలెం గ్రామానికి చెందిన మునగాల మాలకొండారెడ్డి కుమార్తె మంజూషా ఇష్టం లేని వివాహం చేస్తున్నారని గత సంవత్సరం డిసెంబర్ 4న వెళ్ళి పోయింది. కాగా మంజూషా తిరుపతిలో ఓ హోటల్‌లో పని చేస్తున్నట్లు సమాచారం అందుకున్న ఎస్సై ప్రసాదరెడ్డి తన సిబ్బంది పంపించడంతో వారు శుక్రవారం గుడ్లూరుకు తీసుకొచ్చారు.

వెలిగండ్లలో సైన్స్ కార్యక్రమం

వెలిగండ్ల: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సైన్స్ ఫెయిర్ కార్యక్రమం చేపట్టారు. 80 రకాల ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఎంపీపీ రామన మహాలక్ష్మమ్మ, జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, మార్కాపురం డిప్యూటీ ఈఓ చంద్రమౌళీశ్వరరావు, మండల ప్రత్యేక అధికారి నాయక్, ఎంపీడీఓ సుకుమార్, ఎంఈఓ దాసూ ప్రసాద్ రామన తిరుపతిరెడ్డి, తాతపూడి సురేష్, రాజాల కొండారెడ్డి, ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

కూలీల హాజరు సక్రమంగా నమోదు చేయాలి



ఎడ్లూరుపాడులో ఉపాధి హామీ కూలీల మస్టర్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీఓ రామకృష్ణ

జరుగుమల్లి(సింగరాయకొండ): ఉపాధి పథకం పనులను కూలీలు నిబంధనల ప్రకారం చేయాలని ఎంపీడీఓ పి.రామకృష్ణ సూచించారు. జరుగుమల్లి మండలంలోని ఎడ్లూరుపాడులో అభివృద్ధి పనులను పరిశీలించడంతోపాటు పాఠశాలలను ఎంపీడీఓ తనిఖీ చేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ.. ఉపాధి హామీ పనులకు కూలీలు వస్తేనే హాజరు వేయాలని ఫీల్డ్ అసిస్టెంట్‌కు సూచించారు. కూలీలు రాకుండా వచ్చినట్లు హాజరు వేస్తున్నారన్న ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. గ్రామ సచివాలయంలో మండల ప్రత్యేకాధికారి గ్రంధి మాధవితో పాటు జగనన్న లేఅవుట్లపై సమీక్ష నిర్వహించారు. లేఅవుట్‌లో 18 ప్లాట్లు ఉండగా 5 గృహాలు నిర్మాణ దశలో ఉన్నాయని ఉగాది నాటికి లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. అంగన్‌వాడీ సెంటర్‌ను తనిఖీ చేయగా ఐదుగురు చిన్నారులు మాత్రమే ఉండటాన్ని ప్రశ్నించారు. సెంటర్‌కు పిల్లలు వచ్చేలా చూడాలని కార్యకర్తకు సూచించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి గ్రామ సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. సర్పంచ్ రావి శ్రీను, గృహ నిర్మాణశాఖ అధికారి అవినాష్, ఏపీఓ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి మాధురి, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టేషనరీ అందజేత



విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేస్తున్న వెంకటేశ్వర్లు

టంగుటూరు: మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మాదిగ జనసేవా సమితి ఆధ్వర్యంలో పుస్తకాలు, పలకలు, పెన్నులు, పెన్సిళ్లు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాదిగ సేవా సమితి కోఆర్డినేటర్ గద్దల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు అండగా ఉండాలనే ఉద్దేశంతో సేవా కార్యక్రమాలు ప్రారంభించామన్నారు. ఎంఈఓ చెంచుపున్నయ్య, సమితి ఉపాధ్యక్షుడు చావలి బాలకోటయ్య, నాయకులు మేదరమిట్ల భరత్‌రెడ్డి, మండల రైతు సంఘం అధ్యక్షుడు జయరామిరెడ్డి, సమితి నాయకులు అట్లూరి అమ్మయ్య, విజయభాస్కర్ పాల్గొన్నారు.

భూముల రీసర్వే రైతులకు వరం

టంగుటూరు: జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష రీ సర్వే రైతులకు వరంలాంటిదని తహసీల్దార్ చిరంజీవి పేర్కొన్నారు. మండలంలోని పొందూరు గ్రామంలో రీ సర్వేలో భాగంగా రైతుల హక్కు పత్రాలను తహసీల్దార్ చిరంజీవి, సిబ్బంది పరిశీలించారు. తహసీల్దార్ మాట్లాడుతూ.. మండలంలోని 17 రెవెన్యూ గ్రామాల్లో ఇప్పటికే ఏడు గ్రామాల్లో రీసర్వే పూర్తయిందన్నారు. ప్రస్తుతం పొందూరులో రైతుల హక్కు పత్రాలను పరిశీలించి, రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం హక్కు పత్రాలు ఇవ్వలేకపోయినవారు తహసీల్దార్ కార్యాలయంలో అందించాలని సూచించారు.

భూ రీ సర్వే వేగవంతంగా పూర్తి చేయాలి

వెలిగండ్ల: భూముల రీ సర్వే వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా సర్వే అండ్ అండ్ రికార్డ్స్ ఆఫీసర్ కె. గౌస్‌బాషా అన్నారు. జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకంలో భాగంగా మండలంలోని మొగళ్ళూరులో జరుగుతున్న భూముల రీ సర్వే శుక్రవారం పరిశీలించారు. మొగళ్ళూరు సచివాలయంలో సమీక్షించారు. తహసీల్దార్ నాగార్జునరెడ్డి, డీఐఓఎస్‌లు కె.వి శేషగిరిరావు పాల్గొన్నారు.

పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే ఆటో సీజ్

టంగుటూరు: పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే ఆటో సీజ్ చేస్తామని ఎస్సై ఖాదర్‌బాషా హెచ్చరించారు. స్థానిక టోల్ ప్లాజా వాహనదారులకు, ప్రయాణికులకు రోడ్డు ప్రమాదాలపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ.. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం వల్ల వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అనంతరం సరైన పత్రాలు, సీటు బెల్టు, హెల్మెట్ లేని 20 మంది వాహనదారులకు ఈ–చలానా ద్వారా రూ.3200 జరిమానా విధించారు.